రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM
విలేఖరులు కావలెను
అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు :
7396014218 / 6302990763
సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 19 | శుక్రవారం 7 - 2 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 19 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 7 FRIDAY FEBRUARY 2025 PAGES : 8 Rs :2-00

## మంత్రులు స్లోగా ఉంటే కుదరదు... ఎవరినీ ఉపేక్షించను: సీఎం చంద్రబాబు



అమరావతి:ఏపీ క్యాబినెట్ భేటీ అనంతరం సీఎం చంద్రబాబు మంత్రులతో మాట్లా డారు. మంత్రుల పనితీరు మెరు గుపడాలని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన తొలి 6 నెలలు రాష్ట్రాన్ని చక్కదిద్దు కోవడ ంపైనే దృష్టి కేంద్రీకరిం చానని, మంత్రుల పనితీరు గురించి పెద్దగా పట్టించుకోలేదని అన్నారు. కానీ ఇకపై మంత్రుల పనితీరుపై ఫోకస్ పెడతానని, ఎవరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. మంత్రులు నిదానంగా ఉంటే కుదరదని, గేర్లు మార్చి ముందుకు వెళ్లాలని అన్నారు. మంత్రుల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక, మంత్రులు ఆప్కాస్ ద్వారా కాకుండా... శాఖల వారీగా ఔట్ సోర్సింగ్ సిబ్బందిని తీసుకోవచ్చని సూచించారు.ల

**ఏపీ మంత్రులకు ర్యాంకులు... చంద్రబాబు, పవన్, లోకేశ్ స్థానాలు ఎంతో తెలుసా?**

పనితీరు ఆధారంగా ఏపీ మంత్రులకు ర్యాంకులు ప్రకటించారు. ఫైళ్ల క్రియరెన్స్ ను ప్రధాన ప్రాతిపదికగా తీసుకుని ర్యాంకుల జాబితా రూపొ ందించారు. ఇందులో ముఖ్యమంత్రి చంద్రబాబుకు 6వ స్థానం లభించింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 10వ స్థానంలో ఉండగా... విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, హెచ్ఆర్ ....డీ శాఖల మంత్రి నారా లోకేశ్ 8వ స్థానంలో ఉన్నారు. ఈ మినిస్టర్స్ ర్యాంకింగ్స్ లో రాష్ట్ర న్యాయ శాఖ, మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ తొలి స్థానంలో నిలిచారు. 2వ స్థానంలో కందుల దుర్గేశ్, 3వ స్థానంలో కొండపల్లి శ్రీనివాస్ ఉన్నారు. నాదెండ్ల మనోహర్ 4, డోలా బాలవీరాంజనేయస్వామి 5, సత్యకుమార్ 7, బీసీ జనార్దన్ రెడ్డి 9, సవిత 11, కొల్లు రవీంద్ర 12, గొట్టిపాటి రవికుమార్ 13, నారాయణ, 14 టీజీ భరత్ 15, ఆనం రామనారాయణరెడ్డి 16, అచ్చెన్నాయుడు 17, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి 18, గుమ్మిడి సంధ్యారాణి 19, వంగలపూడి అనిత 20, అనగాని సత్యప్రసాద్ 21, నిమ్మల రామానాయుడు 22, కొలుసు పార్థసారథి 23, పయ్యావుల కేశవ్ 24వ స్థానంలో నిలిచారు.

## ఏపీ క్యాబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పార్థసారధి



అమరావతి:ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ముగిసిన అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరాలు తెలిపారు. ఏపీ నాలెడ్జ్ సొసైటీ కెపాసిటీ బిల్డింగ్-2025కి క్యాబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. గతంలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం ఉండేదని, ఇప్పుడు కేంద్రం పాలసీలకు తగినట్టు ఏపీ రాజధాని అమరావతిలో అలాంటి సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా పారిశ్రామికవేత్తలను ఆదుకునేలా ఎంఎస్ఎంఈ విధానంలో మార్పులకు ఆమోదం లభించిందని తెలిపారు. విద్యుత్ సహా పలు విభాగాల్లో ఇండస్ట్రియలిస్టులకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదించినట్టు వివరించారు. "కోరమాండల్ సంస్థ కోరిన రాయితీ అంశానికి ఆమోదం తెలిపాం. తిరుమలలోని లడ్డూ తయారీ పోటులో 15 మంది సూపర్ వైజర్ల నియామకానికి ఆమోదం లభించింది. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ పరిధిలోని రైతులకు పరిహారంపైనా నిర్ణయం తీసుకున్నాం. బాధిత రైతులకు ఎకరానికి రూ.8 లక్షలు ఇచ్చేందుకు క్యాబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల కోసం అడ్వాన్స్ టైమ్ స్లాట్ పెడుతున్నాం. రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద డైనమిక్ క్యూ మేనేజ్ మెంట్ ఏర్పాటు చేస్తాం. పేదలకు ఇళ్ల విషయంలో గత వైసీపీ ప్రభుత్వం ఏమీ పట్టనట్టు వ్యవహరించింది. కూటమి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్న దానిపై చర్చించాం. పోలవరం నిర్వాసితుల ఇళు త్వరగా పూర్తిచేయాల్సి ఉంది. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. విద్యుత్ భారం ప్రజలపై పడకూడదని సీఎం చెప్పారు" అని మంత్రి పార్థసారథి వివరించారు.

## జగన్ భార్య భారతిని నేను ఇదే కోరుతున్నా: బుద్దా వెంకన్న



అమరావతి:30 ఏళ్లు తానే సీఎం అంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై టీడీపీ నేత బుద్ధా వెంకన్న మండి పడ్డారు. జగన్ ను మానసిక వైద్యుడికి చూపించాల్సిందిగా ఆ యన భార్య భా రతిని కో రు తున్నానని చెప్పారు. ఐ దేళ్లు నేరస్తులతో కలిసి పాల న చేసిన జగన్ కు... ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ఓడిపోయి ఏడు నెలలు కూడా కాకముందే జగన్ అప్పుడే భ్రమల్లో జీవిస్తున్నారని అన్నారు.అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలకు కనీస గుర్తింపు కూడా జగన్ ఇవ్వలేదని వెంకన్న విమర్శించారు. ఇప్పుడు మీడియా ముందుకు వచ్చి కార్యకర్తల గురించి గంటల సేపు మాట్లాడుతున్నారని విమర్శించారు. జగన్ పాలనలో వైసీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు తప్ప మరెవరూ సంతోషంగా లేరని చెప్పారు. దమ్ముంటే జగన్ అసెంబ్లీకి వెళ్లి మాట్లాడాలని సవాల్ విసిరారు. జగన్ పాలనలో మహిళలను అసెంబ్లీలో కించపరిచేలా మాట్లాడారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వంలో మహిళలను గౌరవిస్తున్నామని చెప్పారు. మీడియా ముందుకు వచ్చి జగన్ అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. జగన్ 2.0లో ఇప్పుడున్న 11 సీట్లు కూడా ఉండవని ఎద్దేవా చేశారు.

## సాయిరెడ్డి అయినా అంతే, లెక్క ఇదీ : చంద్రబాబు సిద్ధమా - జగన్..



అమరావతి:మాజీ ముఖ్యమంత్రి జగన్ సంచలన వ్యాఖ్యలు చేసారు. చంద్రబాబు పై ధ్వజమెత్తారు. తొమ్మిది నెలల పాలనలో 80,820 కోట్లు అప్పులు చేసిందని చెప్పారు. అమరావతి పేరుతో మరో 50 వేల కోట్ల అప్పులు చేస్తుందన్నారు. సాయి రెడ్డి రాజీనామా పై జగన్ తొలి సారి స్పందించారు. అసెంబ్లీకి హాజరు.. జిల్లాల పర్యటనల పైన క్లారిటీ ఇచ్చారు. డిప్యూటీ మేయర్ల పదవి కోసం రాజకీయంగా అరాచకం చేస్తున్నారని మండిపడ్డారు. పోలవరం ఎత్తు తగ్గింపు పై నిలదీసారు. తన పైన అనర్హత వేటు వేస్తే తాను సిద్దంగా ఉన్నానని.. చంద్రబాబు సిద్దమా అని సవాల్ చేసారు.మాజీ ముఖ్యమంత్రి జగన్ కూటమి ప్రభుత్వం పైన తీవ్ర విమర్శలు చేసారు. నీతి అయోగ్ రిపోర్టు పైన చంద్రబాబు చెప్పిన లెక్కలకు కౌంటర్ ఇచ్చారు. తన హాయంలో జీఎస్డీపీ లెక్కలను బయట పెట్టారు. తన హయాంలో అప్పుల గురించి ఇదే విధంగా ప్రచారం చేసారని మండిపడ్డారు. హామీల అమలులో చంద్రబాబు విఫలమయ్యారని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో తనకు మాట్లాడే అవకాశం ఇచ్చే అంశం పై మరోసారి కీలక వ్యాఖ్యలు చేసారు. జిల్లాల పర్యటనలు త్వరలోనే ప్రారంభం అవుతాయని జగన్ వెల్లడించారు. పార్టీ వీడిన సాయిరెడ్డితో సహా ఇతర నేతల గురించి జగన్ కీలక వ్యాఖ్యలు చేసారు. బెదిరించారో, భయపెట్టారనో, ఒత్తిడి ఉందనో పార్టీ మారితే వ్యక్తిత్వం, గౌరవం కోల్పోయినట్లేనని వ్యాఖ్యానించారు. సాయిరెడ్డితో సహా ఎవరికైనా ఇదే వర్తిస్తుందని చెప్పారు. ఎన్నికలు త్వరగా రావాలని ప్రజలు కోరుకుంటున్నారని జగన్ చెప్పుకొచ్చారు. రాబోయే రోజుల్లో చంద్రబాబును నిలదీసే రోజులు వస్తాయన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో చేసిన అప్పుల లెక్క లను జగన్ వివరించారు. ఈ అప్పులు ఎవరి జేబుల్లోకి పోతున్నాయని ప్రశ్నించారు. సంపద సృష్టించటం ఎలాగో చెప్పాలని చంద్రబాబు అడుగుతున్నారని ఎద్దేవా చేసారు. వాలంటీర్లను, ఉద్యోగులను మోసం చేసారని ఆరోపించారు. బడ్జెట్ లో పోలవరం ఎత్తు తగ్గిస్తుంటే మౌనంగా ఉండిపోయారని ఆగ్రహం వ్యక్తం చేసారు. దావోస్ లో పెట్టుబడులు రాలేదని.. పెట్టుబడి దారులను వేధిస్తున్నారని జందాల్ వ్యవహారాన్ని జగన్ ప్రస్తావించారు. మెడికల్ కళాశాలలను ప్రయివేటుకు అప్పగించాలని ఈ ప్రభుత్వం సిద్ధమయి ందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం తగ్గుతుంటే.. చంద్రబాబు జేబులో ఆదాయం పెరుగుతుందని జగన్ ఆరోపించారు. మద్యం, ఇసుక, ఫ్లై యాష్ మాఫియాలు పెదబాబు, చినబాబు, దత్తపుత్రుడుకు వాటాలు ఇస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యేలే పేకాట క్లబ్ లు నడుపుతున్నారని జగన్ ఆరోపించారు. నియోజకవర్గంలో ఏం జరగాలన్నా ఎమ్మెల్యేల అనుమతి తీసుకోవాల్సిందేనని జగన్ వ్యాఖ్యానించారు. లిక్కర్ కేసులో మిథున్ రెడ్డికి ఏం సంబంధమని ప్రశ్నించారు. ఎవరో ఒకర్ని ఇరికించి.. కేసులు పెడుతున్నారన్నారు. మద్యం బేసిక్ ధరలు తగ్గించి.. సరఫరా తగ్గించిన తనకు లంచాలు ఇస్తారా.. రేట్లు , సరఫరా పెంచిన చంద్రబాబుకు మామూళ్లు ఇస్తారా అని జగన్ ప్రశ్నించారు. రాజకీ యాల్లో కష్టాలు ఉంటాయని... ఐదేళ్లు కష్టపడితే మనం టైం వస్తుందని చెప్పు కొచ్చారు. అసెంబ్లీకి హాజరు కాకుంటే ఏ చర్యలు తీసుకున్నా తాను సిద్దంగా ఉన్నా నని జగన్ తేల్చి చెప్పారు. తాను చేసిన జగన్ 2.0 కామెంట్స్ గురించి మరింత స్పష్టత ఇచ్చారు.

## అక్రమ వలసదారుల తరలింపు కొత్తేమీ కాదు: జై శంకర్



న్యూఢిల్లీ : అమెరికా ప్రభుత్వం భారత్ కు అక్రమ వలసదారు లను ప్రత్యేక విమా నంలో తిప్పి పంపిన నేపథ్యంలో, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జై శంకర్ నేడు రాజ్యసభలో ప్రకటన చేశారు. అక్రమ వలస దారుల తరలింపు అనేది కొత్తేమీ కాదని అన్నారు. చాలా ఏళ్ల నుంచి దేశ బహిష్కరణలు జరు గుతు న్నాయని, 2009 నుంచి ఇలాంటి బహిష్కరణలు చూస్తూనే ఉన్నామని తెలిపారు. ఇలాంటి బహిష్క రణల సమయంలో కొందరు ప్రాణాలు కోల్పోతుంటారని వివరించారు. అక్రమ వలసలను అరికట్టేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తూనే ఉందని జై శంకర్ స్పష్టం చేశారు. ఒక్క భారత్ అనే కాకుండా... అన్ని దేశాల అక్రమ వలసదా రులను అమెరికా వెనక్కి పంపిస్తోందని వెల్లడించారు. తమ దేశస్థులు చట్టవిరు ద్ధంగా విదేశాల్లో ఉంటే వారిని స్వదేశాలకు రప్పించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.

## సునీల్ కుమార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి: రఘురామకృష్ణరాజు



అమరావతి: సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ పై డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు విరుచు కుపడ్డారు. నిన్న ఆకివీడులో జరిగిన ఘటనకు సునీల్ బాధ్యత వహించాలని అన్నారు. వివరాల్లోకి వెళితే... ఆకివీడులో నిన్న సాయంత్రం సునీల్ కుమార్ అనుచరులు హల్ చల్ చేశారు. ఇన్నోవా కారుకు పోలీస్ స్టిక్కర్ వేసుకుని వచ్చి... మున్సిపాలిటీ వద్ద కొందరు వ్యక్తులు గొడవ చేశారు. కారుపై సునీల్ కుమార్ ఫొటో కూడా ఉంది. సునీల్ కుమార్ చెబితేనే వాళ్లు వచ్చినట్టు తాము తెలుసుకు న్నామని చెప్పారు. ఇన్నోవా కారు సునీల్ అనుచరుడు జోగారావు పేరుపై ఉందని తెలిపారు. కారులో వచ్చిన వాళ్లు ప్రభుత్వ కార్యాలయంపై దాడి చేశారని... కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు చూస్తున్నారని మండి పడ్డారు. సునీల్ కుమార్ ను వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. ఆకివీడులో కోర్టు అనుమతులతో ఆక్రమణల ను పోలీసులు తొలగిస్తున్నారు. ఆక్రమణదా రులకు మద్దతుగా ఘర్షణ సృష్టించేందుకు సునీల్ కుమార్ అనుచరులు ఆకివీడులో తిరుగుతున్నారని స్థానికులు చెబు తున్నారు. ఇది రఘురామ నియోజకవర్గం కావడంతో, ఆయన కస్టోడియల్ కేసులో సునీల్ కుమార్ ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో పోలీసులు అలర్ట్ అయ్యారు. కారుతో పాటు ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.

## చంద్రబాబుకు సీపీఐ రామకృష్ణ లేఖ

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ లేఖ రాశారు. 2024-25 ఏడాదికి కేంద్ర ప్రభుత్వం ఏపీకి ఇచ్చిన నిధులకు సంబంధించి శ్వేతపత్రం విడుదల చేయాలని లేఖలో ఆయన కోరారు. రాష్ట్రానికి రావాల్సిన రూ. 3,324 కోట్లు తగ్గిన మాట నిజమా? కాదా? అని ఆయన ప్రశ్నించారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది నిధుల రాక తగ్గిందని అన్నారు. వాస్తవాలను వెల్లడిం చకుండా ఏపీకి రూ. 3 లక్షల కోట్లు ఇచ్చామని కేంద్ర హోంమ ంత్రి అమిత్ షా చెప్పడం దారుణ మని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ. 17 వేల కోట్ల అప్పులు ఉన్నాయని కేంద్రం చెపుతోందని... అలాంటప్పుడు కేవలం రూ. 11,500 కోట్ల ప్యాకేజీ ఇవ్వడం వల్ల సమస్య పరిష్కారం కాదని రామకృష్ణ అన్నారు. ప్లాంటును కాపా డుకోవడానికి శాశ్వత పరిష్కారం చూపించి, సొంత ఇను ము గనులు కేటాయించాలని కోరారు. సెయిల్ లో విలీనం చేయాలని ఆయన సూచిం చారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆగదనే అనుమానాలు తమకు ఇప్పటికీ ఉన్నాయని తెలిపారు.

# కర్లపాలెం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

- నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం: రోడ్డు ప్రమాదాలను తగ్గించడంపై దృష్టి సారించాలి
- హెల్మెట్ ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి
- స్టేషన్ పరిధిలో ఉన్న పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 06 : పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ గురువారం కర్లపాలెం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి, క్రైమ్ రికార్డ్ లను తనిఖీ చేసినారు. స్టేషన్ పరిధిలో ఎక్కువగా జరిగే నేరాల గురించి ఆరాతీశారు. విచారణ దశలో వున్న కేసుల దర్యాప్తు పరిశీలించారు. పోలీస్ సిబ్బందితో వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరితో మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధులు, శాఖపరంగా ఉన్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రికార్డులలో ఎప్పటికప్పుడు సమాచారాన్ని సక్రమంగా పొందుపరచాలన్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. శాఖ పరమైన సమస్యలను స్వయంగా తెలపవచ్చునని, సమస్యల పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విచారణ దశలో ఉన్న కేసులను వేగవంతంగా దర్యాప్తు చేసి కేసుల పెండెన్సీని తగ్గించాలన్నారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు సిసిటిఎన్ఎస్ లో అప్లోడ్ చేయాలన్నారు. స్టేషన్ పరిధిలో ఉన్న పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. వారి జీవనశైలి, ఎవరైన కొత్త వ్యక్తులను కలుస్తున్నారా! ఏదైన నేరానికి పాల్పడడానికి అవకాశం ఉందా వంటి సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకొని, వారు నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో 216వ జాతీయ రహదారి వెళుతున్నందున రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు హైవే అధికారులను కోఆర్డినేట్ చేసుకొని గతంలో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్న, రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోవడానికి అవకాశం ఉన్న ప్రదేశాలలో బ్లింకింగ్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. మరికొన్ని ప్రదేశాలలో రేడియం స్టిక్కర్లు అతికించిన డ్రమ్ములను జిగ్ జాగ్ లో ఏర్పాటు చెయ్యాలన్నారు. పాదచారులు హైవే దాటే ప్రదేశాలలో జీబ్రా క్రాసింగ్ లైన్లు వేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు మృత్యువాత పడుతున్నారన్నారు. దీనికి ప్రధాన కారణం






ద్విచక్ర వాహనాల పై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించకపోవడమే, కనుక ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి హెల్మెట్ యొక్క ప్రాధాన్యత అర్థమయ్యే రీతిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. నేరాలు ఛేదించడంలో, నియంత్రించడంలో సీసీ కెమెరాలు పాత్ర కీలకమన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి ఒక్క గ్రామంలో, కూడళ్లలో, ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించి స్వతహాగా వారే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చైతన్యం తీసుకురావాలన్నారు. దొంగతనాలు ఇతర ప్రాపర్టీ నేరాలను నియంత్రించడానికి గస్తీని ముమ్మరం చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయడానికి నిర్మానుష్య ప్రాంతాలలో, ముఖ్యమైన ప్రదేశాలలో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిఎస్పీ అభిషేక్, బాపట్ల రూరల్ సర్కిల్ సిఐ హరికృష్ణ, కర్లపాలెం ఎస్.ఐ రవీంద్ర ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి విజయాం సాదించేలా కూటమి నాయకులు కృషి చేయాలి.... వేగేశన



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 06 : గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపునకు బిజెపి, టిడిపి, జనసేన నాయకులు కృషి చేయాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పిలుపునిచ్చారు. గురువారం బాపట్ల నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఓటర్ల ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని, కూటమి నాయకులు ఏకతాటిపై వచ్చి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రూపానంద రెడ్డి, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి, మండల అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, కూటమి నాయకుల, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పలు రెస్టారెంట్ లపై ఆహార భద్రతా తనిఖీ అధికారుల కొరడా...



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 06 : బాపట్ల పట్టణంలో గురువారం మూడు జిల్లాల అధికారి ప్రభాకర్ రావు మరియు భద్రతా తనిఖీ అధికారి దేవరాజు సిబ్బందితో కలిసి ఆకస్మికంగా పలు రెస్టారెంట్లపై దాడులు నిర్వహించి అనేక లోపాలను గుర్తించారు. ఈ సందర్భంగా మూడు జిల్లాల అధికారి ప్రభాకర్ రావు మాట్లాడుతూ హెూటల్ నిర్వాహకులు వంటలకు ఉపయోగించే నునే పట్ల పాటించవలసిన జాగ్రత్తల పై పలు సూచనలు అందించారు. అనతరం జిల్లా అధికారి దేవరాజుమాట్లాడుతూ సురక్షితం కానీ అనేక రకాల ఆహార పదార్థాలను వినియోగించడం పదేపదే కాచిన నూనెను వాడటం మాంసాహారాలను రిఫ్రిజిరేటర్ లో భద్రప రచడం లాంటి లోపా లు ఎన్నో బయ టప డ్డాయని ఆహార భద్ర తా తనిఖీ అధి కారి దేవరాజు అన్నా రు. పలు రెస్టారెంట్లో ఆహా ర నాణ్యత లేదని శాంపుల్ సేకరించావుని ఫలితం వచ్చిన తర్వాత కేసు నమో దు చేయ బడతాయని తెలి పారు. అధికారులు తని ఖీలు నిర్వహిస్తున్నారని ముందస్తు సమాచారంతో పలు రెస్టారెంట్లు ముందుగానే మూతపడ్డాయి. గత కొద్ది నెలల క్రితం జిల్లా ఆహార భద్రత తనిఖీ అధికారి ఏ.జి కాలేజీ రోడ్డులోగల ఓ బిర్యాని పాయింట్ పై సోదాలు నిర్వహించి అపరాద రుసుము క్రింద లక్ష రూపాయిలు జరిమానా విధించి నట్లుగా, అదేవిదంగా స్థానిక చీలు రోడ్డు సెంటర్ లో గల ఓ టిఫిన్ హెూటల్ లోనూ థనికీలు నిర్వ హించి లోపాలు కనిపె ట్టటం తో భారీ జరి మానా విధించి నట్లు గాను జిల్లా అధి కారి దేవరాజ్ తెలి పారు. ఇదేవిద ముగా సోదాలు నిర్వహి సా మని కల్తీ జరిగిందని అను మానం వస్తే ప్రయో గశాల కు పంపించి పరీక్షలు చేయించి తేడా కనిపిస్తే మూల్యం తప్పదని వారు హెచ్చరించారు.






అదేవిదంగా ఆహార భద్రత అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని ఆహార పదార్థాలలో కల్తీ జరిగిందని అనుమానం వస్తే చట్టపరమైన చేర్యలుకుడా తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ తనిఖీలలో బాపట్ల పురపాలక సంఘం శానిటరీ ఇన్స్పెక్టర్ కరుణ తదితరులు పాల్గొన్నారు.

# జీరో పావర్టీ పి-4 విధానానికి ఫిబ్రవరి 7 నుంచి 22వరకు సర్వే




రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 06 : దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకే జీరో పావర్టీ పి-4 విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్ తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. పేదరికాన్ని రాష్ట్రంలో సమూలంగా నిర్మూలించాలనే దిశగా ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ చెప్పారు. జీరో పావర్టీ పి-4 విధానానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుం దన్నారు. యాన్ని సేకరిం చడా నికి ప్రశ్న పత్రం ద్వా రా సర్వేను ప్రణాళికా విభా గం రూపొంది స్తుం దన్నారు. ఫిబ్రవరి 7 నుంచి 22వ తేదీ వర కు నిర్వహించే సర్వేలో పౌరులను భాగస్వా మ్యం చేసే లక్ష్యంతో మార్గ దర్శకాలు ఇవ్వ నున్నట్లు చెప్పా రు. పేద కుటుంబాలను ఆర్థికం గా బలోపేతం చేయ డమే లక్ష్య మని ఆయన వివరించారు. ప్రతి ఇంటిని ప్రగతి ప్రగతి పథంలో నడిపించడం, వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్-2047 కొరకు నియోజకవర్గ స్థాయిలో ప్రణాళికలు రూపొంది ంచుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సర్వే శరవేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో పనిచేయ నుందన్నారు. ఎన్జీ వోలు, ఎన్ఆర్ఐ లు, వ్యాపా రస్తులు, స్థానిక నాయ కులు, వివిధ రం గాలలో నిపుణులను భాగ స్వామ్యం చేయడం, వారి నైపు ణ్యం, వన రులను సద్వి నియో గం చేసు కో వా ల న్నా రు. ప్ర జల నుండి అ భిప్రా




# హెల్మెట్ వాడకం పై అవగాహన



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 06 : వాహనదారుల హెల్మెట్ ధరించకపోవడంతో చాలామంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం వల్ల ఒక రక్షణ కవచనంలో ఉపయోగపడుతుందని బాపట్ల పట్టణ సి.ఐ ఆర్ రాంబాబు అన్నారు. గురువారం స్థానిక పాత బస్టాండ్ సెంటర్ వద్ద తనికీలు నిర్వహించి ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకం మూలాన కలిగే ప్రయోజనాలను వాహనాలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పకుండా హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. చిన్నపిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని, మద్యం సేవించి వాహనం నడపరాదని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయరాదని వాహనదారులకు పలు సూచనలు చేశారు. హెల్మెట్ లేని వారికి కొంతమందికి అపరాధ రుసుము విధింకానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సై చంద్రావతి సిబ్బంది తదితరులు ఆయన వెంట ఉన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# గుండుపోటు బాధితులకు అందుబాటులో ఇంజక్షన్..: జిల్లా కలెక్టర్ షణ్మోహన్



కాకినాడ )ఫిబ్రవరి 6:గుండెపోటు బాధితులకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యవసర వైద్యం అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు గుండెపోటు లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో రూపొందించిన గోడపత్రికను గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా వైద్యశాల సమన్వయకర్త (డీసీఎచ్ఎస్) డా. ఎన్. స్వప్నతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుని ఏరియా ఆసుపత్రి తో పాటు జిల్లాలో ఉన్న తొమ్మిది సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో గుండెపోటు బాధితులకు అందించే ఇంజక్షన్ అందుబాటులో ఉందన్నారు. గుండె నొప్పి గురైన వారికి హబ్ అండ్ స్పోక్ విధానంలో రూ.40 వేల ఖరీదైన ఇంజక్షన్ ను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు గుండె నొప్పికి గురైన 82 మందికి ఈ ఇంజక్షన్ అందించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. గుండె నొప్పికి గురయ్యే వారు తొలి గంట సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అందించాల్సిన వైద్య సేవలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ సందర్భంగా కోరారు.

# 8న కుంభమేళాకు ప్రత్యేక రైలు

## ఫలించిన కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషి

## హర్షం వ్యక్తం చేస్తున్న భక్తులు



కాకినాడఫిబ్రవరి 6:కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక కృషితో రైల్వే శాఖ కాకినాడ నుండి కుంభమేళాకు మరో ప్రత్యేక రైలును ఏర్పాటు చేసింది. జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు ఉత్తరప్రదేశ్ లో ప్రయాగ్ రాజ్ వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మహా కుంభమేళా కు హాజరయ్యేందుకు గతంలో రైల్వే శాఖ ఫిబ్రవరి 20న కాకినాడ నుండి ప్రయోగరాజ్ కు ఏసీ బోగీలతో ప్రత్యేక రైలు ఏర్పాటు చేసింది. అయితే భక్తుల నుండి వస్తున్న డిమాండ్ దృష్టి ఉంచుకుని సామాన్యులకు సైతం అందుబాటులో ఉండే విధంగా ఏసీ తో పాటు స్లీపర్ క్లాస్ బోగీలతో అదనంగా మరో ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ జనవరి 20న కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు లేఖ రాశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే శాఖ ఫిబ్రవరి 8న మరో అదనపు రైలును ఏర్పాటు చేసింది. 07095 నెంబర్ తో కాకినాడలో ఫిబ్రవరి 8న మధ్యాహ్నం 2.30 గం. బయలుదేరే ప్రత్యేక రైలు రెండు రోజుల తర్వాత ప్రయాగ్ రాజ్ కు చేరుకోనుంది. ఈ సందర్భంగా భక్తుల డిమాండ్ దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక రైలు ఏర్పాటుకు కృషి చేసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు కాకినాడ జిల్లా ప్రజలు, భక్తులు కృతజ్ఞతలు తెలిపారు

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు మండలికే వన్నె తెస్తుంది

## పేరాబత్తుల సత్యవేణి , వనమాడి మోహన్ వర్మ



కాకినాడ )ఫిబ్రవరి 6:ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రల ఎమ్మెల్సీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు మండలికే వన్నె తెస్తుందిని పేరాబత్తుల రాజశేఖర్ సతీమణి పేరాబత్తుల సత్యవేణి, శాసనసభ్యులు వనమాడి కొండబాబు కుమారుడు వనమాడి మోహన్ వర్మ పేర్కొన్నారు.ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువారం పేరాబ త్తుల రాజశేఖర్ సతీమని పేరాబత్తుల సత్యవేణి, కాకినాడ సీటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు కుమారుడు వనమాడి మోహన వర్మ ఎం ఎస్ ఎన్ డిగ్రీ కాలేజీ, ఏ ఎస్ డి ఉమెన్స్ జూనియర్ %&% డిగ్రీ కళాశాల మరియు ఆంధ్ర పాలిటెక్నిక్, ఫిషిరీస్ కార్యాలయం, మున్సిపల్ స్కూల్స్ నందు పర్యటించి పట్టభద్రుల ఓటర్లను కలిసి ఓటును అభ్యర్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగస్తులు, విద్యావంతులు, మేధావి వర్గాల ఆశీస్సులతో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ శాసనమండలలో ప్రశ్నించి పోరాటం చేయడం జరుగుతుందని, కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నందునే రాష్ట్ర ప్రజలు, నిర్భయంగా ప్రశాంతంగా జీవిస్తున్నారని, జగన్ దుర్మార్గం, విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు చంద్రబాబు పవన్ కళ్యాణ్ విరామం లేకుండా పని చేస్తున్నారని, కేంద్రంలో రాష్ట్రం కీలకం కాబట్టే కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ఎక్కువ నిధులు తీసుకురావడం జరుగుతుందని, విద్యావంతులు మేధావులు ఉద్యోగస్తులు పేరాబత్తుల రాజశేఖర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలుపించాలని, నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వ పథకాలు సబ్సిడీలను సద్వినియోగం చేసుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదుగుదలకు రాజశేఖర్ కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, పేరాబత్తుల వరప్రసాద్, వనమాడి హనీషా మోహన వర్మ, పలివెల రవి అనంత కుమార్, కోపనాతి నాగకుమారి, పిర్ల లక్ష్మీ ప్రసన్న, కొనాడ ప్రకాష్, చొక్కా గిరి, ఎం.డి ఆన్సర్, పాలిక నాని, రమ్య, కె వి ఎస్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# 20 నుండి శ్రీ రాఘవేంద్రస్వామి బృందావన 47వ వార్షికోత్సవ వేడుకలు



కాకినాడ ఫిబ్రవరి 6: శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావన్ సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 20 నుండి 47వ వార్షికోత్సవ వేడుకలను భారీ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు సమితి కోశాధికారి ప్రముఖ ఆధ్యాత్మిక చింతనా^రులు పై వెంకటేష్ తెలిపారు. ఈ మేరకు వార్షికోత్సవ ఆహ్వాన పత్రాలను ఉడిపి శిరూర్ మఠాధిపతులు శ్రీ వేద వర్ధన తీర్థ స్వామీజీ ఆవిష్కరించి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడాలని ఆశీర్వదిస్తూ ఫల మంత్రాక్షతులను వెంకటేష్ మరియు ప్రధాన అర్చకులు రవీంద్ర భట్టు లకు అందించారు.ఈ వేడుకలు ఈనెల 19 ఉదయం 8 గంటల నుండి ప్రారంభమవుతుందని సర్ప దోష నివారణ, నాగపూజ పేరిట ఆశ్లేష బలి ప్రత్యేక పూజ జరుగుతుం దన్నారు.20వ తారీకు గురువారం ఉదయం 6 గంటలకు తులాభార విశేష సేవా కార్యక్రమం జరుగుతుందన్నారు. అనంతరం గణపతి హోమము, ప్రార్థన, పుణ్యాహవచనము, పంచగవ్యము, నవగ్రహ యాగము, నవగ్రహ దానము, పవమాన హోమము, మహా పూజ, సమారాధన జరుగుతుందన్నారు. సాయంత్రం ఐదు గంటల నుండి శ్రీ రాఘవేంద్ర స్వామి కి కనకాభిషేక సేవ జరుగుతుంది. అనంతరం పాదపూజ, రంగ పూజ, అష్టావధాన పూర్వక పవళింపు సేవ జరుగుతుందని అనంతరం ప్రసాద వితరణ జరుగుతుంది. ఈనెల 21 శుక్రవారం ఉదయం 6:00 నుండి పంచామృత పూర్వక పంచావింశతి కలసాదివాసం, ప్రధాన హోమములు, గోమూల్య దానం, పంచ వింశతి బ్రహ్మ కలశాభిషేకము, మహా పూజ, అన్న సమారాధన జరుగుతుంది. సాయంత్రం ఐదు గంటల నుండి శ్రీ రాఘవేంద్ర స్వామికి కనకాభిషేక సేవ జరుగుతుంది. అనంతరం పాదపూజ విశేష పూజలు, రంగ పూజ, దీపారాధన, మహా పూజ, అష్టావధాన పూర్వక పవళింపు సేవ, ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. ఈనెల 22న శనివారం ఉదయం 6 గంటల నుండి మహా పూజ, సమారాధన, సాయంత్రం నాలుగు గంటల నుండి శ్రీ రాఘవేంద్ర స్వామి ఉత్సవ మూర్తులతో నగర వీధులలో రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అనంతరం రాత్రి 8 గంటల నుండి పాదపూజ, రంగ పూజ,అష్టావధాన పూర్వక పవళింపు సేవ ప్రసాద్ వితరణ జరుగుతుంది. 23వ తేదీ ఆదివారం ఉదయం అవభ్రత స్నానము, నవక హోమము, కలశాభిషేకము, జరుగుతుందని వెంకటేష్ వివరించారు. తులాభార సేవ తోపాటు ఇతర సేవా కార్యక్రమాల వివరాలు సమితి ట్రస్ట్ కార్యాలయంలో తెలుసుకోవచ్చని ఆయన అన్నారు. ఈ ఉత్సవ మూడు రోజులు భక్తులకు అన్నదాన సేవా కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ప్రతి భక్తుడు పాల్గొని వారి సహాయ సహకారాలను అందించాల్సి ఒదిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శ్రీ వేద వర్ధన తీర్థ స్వామీజీ మాట్లాడుతూ శ్రీ బృందావన సేవా సమితి నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఆధ్యాత్మిక ప్రపంచానికి ఎంతో సహకరిస్తుందని కమిటీ సేవలను కొనియాడారు శ్రీ పేజావర ఆదోక్ష పీఠాధిపతులు శ్రీ విశ్వేశ తీర్థ స్వామీజీ కరకమల సంజాతులు అయోధ్య శ్రీరామ ప్రతిష్ట కమిటీ ప్రతినిధులు శ్రీ విశ్వ ప్రసన్న తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలో ఈ కమిటీ ఎంతో భక్తితో భక్తులకు సేవలు అందిస్తోందని ప్రత్యేకంగా కొనియాడారు. కార్యక్రమంలో కాకినాడ మధ్వసభ కోశాధికారి వేముగంటి రాము,మధ్వ పురోహితులు యాత గిరి మద్వేష్, రాచూరి రామకృష్ణతో పాటు సమితి అధ్యక్షులు భగీరథ శర్మ, కార్యదర్శి వై రాఘవేంద్రరావు, సంయుక్త కార్యదర్శి సత్తిరాజు వెంకటరత్నం, ఉపాధ్యక్షులు ఎస్. అనంతరామారావు, ట్రస్టీలు పాల్గొన్నారు.

# ఏ ఎస్ డి విద్యార్థినుల ప్రతిభ



కాకినాడ ఫిబ్రవరి 6: ఏ ఎస్ డి డిగ్రీ కాలేజీ అటానమస్, కాకినాడ లో చదువుచున్న ఎస్ . శిరీష బి ఏ ( ఎకనామిక్స్), ఎన్ .సురజాక్షి %××% బి ఎస్ సి (బోటనీ) 14వ తేదీ నుండి 29 వ తేదీ వరకు జరిగిన ఎస్ ఎన్ ఐ సి ఢిల్లీ (పీఎం ర్యాలీ ) లో ఒకే పాటకు 900 మంది నృత్యం చేస్తూ 12 ఎన్ సి సి డైరెక్టరేట్స్ 2 నిమిషములలో 12 స్టేట్స్ యొక్క సాంప్రదాయ నృత్యాలను,మన స్టేట్ లంబాడా నృత్యాన్ని ప్రదర్శిస్తూ లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు లో పాల్గొని వరల్డ్ రికార్డు సాధించిన శుభసందర్భంలో తెలంగాణ గవర్నర్ హౌస్ లో తమయొక్క ప్రదర్శనను మరియొక్కసారి ప్రదర్శించి గవర్నర్ చేతులమీదుగా మోమెంటోనూ అందుకున్న సందర్భంలో వారిని ఏపీ %&%తెలంగాణ టీమ్ ని ఏ ఎన్ ఓ కెప్టెన్ డాక్టర్ జి .ప్రమీల రాణి సారథ్యం వహించి వారిని ఢిల్లీ ,తెలంగాణ తీసుకువెళ్లి తీసుకువచ్చిన సందర్భంలో కేడేట్స్ ను అభినందిస్తూ కళాశాలలో చదువుతున్న వీరు ప్రధానమంత్రి పరేడ్ లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ను కలసి రాష్ట్రానికి, జిల్లాకు,ఎన్ సి సి యూనిట్ కు,కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచినందుకు, కళాశాలకు మంచి కీర్తిప్రతిష్టలు తీసుకువచ్చినందుకు ప్రిన్సిపాల్ డాక్టర్ వి .అనంతలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం .సువర్చల,ఫిజికల్ డైరెక్టర్ కెప్టెన్ డాక్టర్ జి .ప్రమీల రాణి,ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ ఎం .వసంతలక్ష్మి,యూజీసీ కోఆర్డినేటర్ జి .అనితా,జె కె సి కో ఆర్డినేటర్ పి .సంజోత అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినులు హర్షంవ్యక్తపరచి వీరి ముగ్గురకు ఘన స్వాగతం పలికి అభినందన సభ ఏర్పాటు చేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ శుభాభినందనలు తెలియజేసిరి

# సింగపూర్ లోని సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్సెస్‌లో అంతర్జాతీయ సెమినార్




కృష్ణా ఫిబ్రవరి 6:సింగపూర్ లోని సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్సెస్ లో జరుగుతున్న అంతర్జాతీయ సెమినార్ లో పాల్గొనడానికి వెళ్లిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ రెడ్డి గురువారం సింగపూర్ లోని గవర్నమెంట్ కట్టిన హౌసింగ్ డెవలప్మెంట్ బోర్డ్ కు వెళ్లి ఒక సంక్షిప్త సర్వేలో పాల్గొనడం జరిగింది ఇందులో ఆదాయం తక్కువున్నటువంటి సింగపూర్ పౌరులు ఎలాంటి జీవనం గడుపుతారు వాళ్లకి ఉన్నటు వంటి స్కూల్లు ,వాళ్లకు లభించే టువంటి వంటి వైద్య సౌకర్యాలు వాళ్ళ ఉద్యోగ నేపథ్యం ,వాళ్ళు పొందే నెలసరి ఆదాయం లాంటి వాటి పైన మైక్రో సర్వే నిర్వహించడం జరిగింది. అక్కడ నివసిస్తున్న కుటుంబ యజమాని సర్జీపీలే వివరాలు అందిస్తూ ప్రభుత్వం అన్ని సౌకర్యాలు అందిస్తుందని పొల్యూషన్ ఫ్రీగా ఉంటుందని ఇలాంటి డెవలప్డ్ దేశంలో 30 సంవత్సరాలు రాగానే ప్రభుత్వమే వారికి లోన్స్ సౌకర్యం అందించి స్థిరపడే విధంగా ప్రోత్సహిస్తుందని తెలపడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుంచి వెళ్ళిన ఒకే ఒక్క డిగ్రీ కాలేజ్ లెక్చరర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సెమినార్ కు వచ్చిన తనకు ఇలా ఒక మైక్రో సర్వే చేయడానికి అవకాశం కలిగినందుకు సంతోషం కలిగిందని ఈ సంక్షిప్త సర్వే రిపోర్ట్ ను రేపు సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్సెస్ లో నా ప్రెజెంటేషన్ తో పాటుగా వివరిస్తానని ఆ అవకాశం ఇచ్చినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపాడు. ఇందులో సింగపూర్ యూనివర్సిటీ లెక్చరర్ తాంమ్స్ ఇతర పార్టిసిపెంట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# పేరాబత్తుల రాజశేఖరం ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



ప్రత్తిపాడుఫిబ్రవరి 6:ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి పార్టీల తరఫున పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతిపాడు లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లను కోరారు ... శాసన సభ్యురాలు వరపుల సత్యప్రభ ఆదేశాల మేరకు ప్రత్తిపాడులో మెట్ల రమణబాబు ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార నిర్వహించారు.. అందులో భాగంగా ప్రత్తిపాడు కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల బూత్ ప్రచారకులకు ఆయన దిశా నిర్దేశం చేశారు.. ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరము కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిన బాధ్యత ప్రతి ఒక్క ఓటర్ పై ఉందని, కూటమి అభ్యర్థికి ఓటు వేయడం ద్వారా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు . కార్యక్రమంలో వారి వెంట ప్రత్తిపాడు కూటమి శ్రేణులు ఉన్నారు..

# శ్రీశైలం శివరాత్రి ఏర్పాట్లలో అపశృతి.. అధికారుల నిర్లక్ష్యానికి గాలిలోకి కార్మికుడి ప్రాణాలు..!

అమరావతి : శ్రీశైలం శివరాత్రి ఏర్పాట్లలో అపశృతి దొర్లింది. అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఓ విద్యుత్ కార్మికుడు బలయ్యాడు. విద్యుత్ షాక్‌తో కరెంటు స్తంభంపైనే వేలాడుతూ ప్రాణాలు వదిలాడు.నంద్యాల జిల్లా శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి ఈ క్రమంలో ఏపీ ట్రాన్స్ కో టెండర్ ప్రాతిపదికన చేపడుతోంది. విద్యుత్ లైన్ ఏర్పాటు పనుల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రం గద్వాల్ జిల్లా రామాపురం గ్రామానికి చెందిన కార్మికుడు కృష్ణ(28) స్తంభంపై కరెంట్ పని చేస్తున్నాడు. అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా కావడంతో విద్యుదాఘాతానికి గురై, స్తంభంపైనే పడిపోయాడు. విషయం తెలుసుకున్న అధికారులు విద్యుత్ కార్మికుడిని కరెంట్ ఫోల్ మీద నుంచి కిందకు దించి దేవస్థానం వైద్యశాలకు తరలించారు. అయితే



అప్పటికే కార్మికుడు మరణించినట్లు వైద్య సిబ్బంది తెలిపింది.విద్యుత్ కార్మికుడిని కాపాడేందుకు దేవస్థాన వైద్యశాల వైద్యులు అన్నిరకాలుగా ప్రయత్నించినా ఫలితం లేకుండాపోయింది. దీంతో విద్యుత్ కార్మికుడు మృతి చెందాడు. దేవస్థానం అధికారులు విద్యుత్ శాఖ అధికారుల సమన్వయ లోపంతో కార్మికుడు మృతి చెందినట్లుగా స్థానికులు మండిపడుతున్నారు. కార్మికుడు విద్యుత్ పనులు చేసేటప్పుడు సప్లై ఉందా లేదా అని పరిశీలించి, సప్లై లేదని నిర్ధారించుకున్న తర్వాతనే పనులు చేయాలి. అయితే విద్యుత్ సప్లై లేనప్పుడు జనరేటర్ తో సప్లై అయినట్లు ప్రాథమిక సమాచారం. ఏది ఏమైనా నిర్లక్ష్యం కారణంగానే విద్యుత్ కార్మికుడు మృత్యు పాలయ్యాడు..!ఇదిలావుంటే, శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఈ మేరకు తేదీలను కూడా ఖరారు చేశారు. ఫిబ్రవరి 19 నుంచి మార్చి 1 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. ఫిబ్రవరి 23న స్వామి, అమ్మవార్లకు సీఎం చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఏడాది బ్రహ్మోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు కృషి చేయాలని సీఎం ఆదేశించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా శివరాత్రి రోజు జరిగే ప్రభోత్సవం, పాగాలంకరణ, బ్రహ్మోత్సవ కల్యాణం, మరునాడు జరిగే రథోత్సవం కార్యక్రమాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. క్యూలైన్ల విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# తెల్లవారుజామున ఇంటి తలుపు తట్టిన వ్యక్తిని.. చూసి షాక్ తిన్న విద్యార్థి..!



హైదరాబాద్: వినూత్న ఆలోచనలు, కార్యక్రమాలతో జిల్లా పాలనలో తనదైన ముద్ర వేస్తున్నారు ఆ జిల్లా పాలనాధికారి. విద్యా విషయాల్లో ఆయన చొరవే వేరు. ఇప్పటికే ఆ అధికారి చాక్ పీస్ పట్టి పాఠాలు బోధించారు. గరిటే చేత పట్టి విద్యార్థులకు భోజనం వడ్డించారు. విద్యార్థులతో హాస్టల్లో రాత్రి బస చేస్తున్నాడు. తాజాగా తెల్లవారుజామున ఓ విద్యార్థి ఇంటి తలుపు తట్టిన ఆ అధికారి ఏం చేశారో.. తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే..!యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా హనుమంతరావు వచ్చిన కొద్ది రోజుల్లోనే పాలనలో తనదైన ముద్ర వేస్తున్నారు. ఆకస్మిక తనిఖీలతో జిల్లా యంత్రాంగంలో హల్చల్ చేస్తున్నారు. విద్య ద్వారానే సమాజాభివృద్ధి చెందుతుందని నమ్మిన కలెక్టర్ హనుమంతరావు విద్యాశాఖపై దృష్టిని సారించారు. ఇందులో భాగంగా విద్యా వ్యవస్థను పటిష్టం చేసే పనిలో పడ్డారు. తరచూ ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తూ ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల ప్రతిభను తెలుసుకుంటున్నారు. తరగతి గదిలో చాక్ పీస్ పట్టి విద్యార్థులకు పాఠాలను కూడా బోధిస్తున్నారు. ముఖ్యంగా హాస్టల్లో విద్యార్థులకు అందుతున్న ఆహారంపై ప్రత్యేక దృష్టిని సారించారు. ప్రభుత్వ హాస్టళ్లను ఆకస్మిక తనిఖీ చేస్తూ ఆహార మెనూ పరిశీలిస్తున్నారు. నాణ్యమైన ఆహారం అందించని ఉపాధ్యాయులు, సిబ్బందిపై సస్పెన్షన్ల వేటు కూడా వేశారు. తనతో పాటు జిల్లా అధికారులు.. ప్రభుత్వ హాస్టల్లో నిద్రించేం దుకు హాస్టల్ నిద్ర కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు.

తలుపు తట్టు (వేకప్ కాల్) కార్యక్రమానికి శ్రీకారం..

తాజాగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న వేళ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం వినూత్న కార్యక్రమాన్ని చేపట్టాలని భావించారు. హాస్టల్ నిద్ర కార్యక్రమంలో భాగంగా రాత్రి సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ లో ఆయన నిద్రించారు. తెల్లవారు జామున ఐదున్నర గంటలకు ఎలాంటి సమాచారం లేకుండా జిల్లా కలెక్టర్ హనుమంతరావు మండలంలోని శేరి గూడెంలో పదవ తరగతి చదువుతున్న ఓ విద్యార్థి ఇంటి తలుపును తట్టి నిద్ర లేపారు. ఇంటి తలుపులు తీసిన విద్యార్థితో.. భరత్ చంద్ర చారి అంటూ తాను జిల్లా కలెక్టర్ నని పరిచయం చేసుకున్నాడు. దీంతో ఆ విద్యార్థి కలెక్టర్ ను చూసి అవాక్కయ్యాడు. భరత్ చంద్ర చారికి తండ్రి లేకపోవడంతో తల్లి కష్టపడి చదివిస్తోంది.కుటుంబ ఆర్థిక స్థితిగతులు, పదవ తరగతి పరీక్షల కోసం ఎలా చదువుతున్నావని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. పదవ తరగతి అనేది విద్యార్థికి మైలు రాయి లాంటిదని, కష్టపడి చదువుకోవాలని విద్యార్థికి కలెక్టర్ సూచించారు. పదవ తరగతి పరీక్షలు పూర్తయ్యే వరకు ప్రతినెల ఐదు రూపాయల సొంత డబ్బులను ఇస్తానని హామీ ఇచ్చారు. ఫిబ్రవరి నెలకు సంబంధించి ఐదువేల రూపాయలను విద్యార్థి భరత్ చంద్ర చారికి అందించాడు. చదువుకునేందుకు స్టడీచైర్ తో పాటు రైటింగ్ ప్యాడ్ ను కలెక్టర్ అందించాడు.

విద్యార్థులకు పదవ తరగతి మైలురాయి

విద్యార్థులు చదువు కోసం తల్లిదండ్రులు కష్టపడుతుంటారని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మీ అమ్మ.. నిన్ను కష్టపడి చదివిస్తున్నందుకు పదో తరగతిలో మంచి మార్కులు సాధించి వారికి సంతోషం ఇవ్వాలని విద్యార్థి భరత్ చంద్ర చారికి కలెక్టర్ హితవు పలికారు. పదవ తరగతిలో కష్టపడి చదివి పాస్ అయితే జీవితంలో విజయానికి తొలి మెట్టు అవుతుందని, కష్టపడి చదివి తల్లితండ్రులు,గురువులు జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన సూచించారు. భరత్ జీవితంలో స్థిరపడేవరకు సహకారం అందిస్తానని కలెక్టర్ తెలిపారు.

పోలీస్ ఆఫీసర్ కావాలని ఉంది: విద్యార్థి భరత్..

జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెల్లవారుజామున మా ఇంటి తలుపు తట్టడం (వేకప్ కాల్)అవాక్కయ్యానిని, కలెక్టర్ గారే స్వయంగా ఇంటికి రావడాన్ని నమ్మలేక పోతున్నానని విద్యార్థి భరత్ చంద్ర చారి చెబుతున్నాడు. తనకు పోలీస్ ఆఫీసర్ కావాలని ఉందని కష్టపడి సాధిస్తానని, మా ఇంటికి కలెక్టర్ రాకతో తనలో ఆత్మవిశ్వాసం పెరిగిందని భరత్ చంద్ర చెబుతు న్నాడు. బాగా చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తానని తెలిపాడు. మా ఇంటి తలుపు తట్టి తన కొడుకును ప్రోత్సహించడం పట్ల జిల్లా కలెక్టర్ కు విద్యార్థి తల్లి విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

# పొలం పనులు చేస్తుండగా కనిపించిన నల్లటి గుర్తులు.. చెక్ చేయగా ఫ్యూజులౌట్

అమరావతి : ఇప్పుడు ఎక్కడ చూసినా ఏదో ఒక ప్రాంతం లో చిరుత కలకలం అనే వార్తలు వింటూనే ఉన్నాం .. అయితే ఇక్కడ కూడా పులి కనిపించింది కానీ అయితే అది పొలంలో మృతి చెంది కనిపించింది.. ఏమి చేయాలో తెలియని రైతు దానిని గుట్టు చప్పుడు కాకుండా పూడ్చిపెట్టాడు. అయితే ఆ పులి ఎందు మృతి చెందింది అంటే..?కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం రామాపురం గ్రామం సమీపంలో అటవీ ప్రాంతం ఉంది. అయితే ఆ ప్రాంతంలో గతంలో చిరుతలు సంచరిస్తూ ఉండేవి ఇప్పటికి అక్కడ ఒక ఆడ చిరుత దానికి సంబంధించిన పిల్లలు తిరుగుతున్నాయి అనేది స్థానిక ప్రజల సమాచారం. అయితే స్థానిక గ్రామాల ప్రజలు వారి పొలాలకు రక్షణగా రాత్రి వేళల్లో పొలము చుట్టూ కంచలాగా కరెంటును అమరుస్తారు. ఎటువంటి జంతువులు వచ్చి పంట నాశనం చేయకుండా ఉండడానికి ఆ ప్రాంత రైతులు అలా చేస్తారు.. అయితే గత నాలుగు రోజుల క్రితం భరత్ రెడ్డి అనే స్థానిక రైతు తన పొలానికి కంచలాగా కరెంటు అమర్చాడు. దాంతో ఆ ప్రాంతానికి వచ్చిన చిరుత ఆ కరెంటు తీగలకు తగిలి



చనిపోయింది. ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారి కూడా స్పష్టం చేశారు.. అయితే ఇక్కడ పులి మృతి చెందిన విషయాన్ని అటవీ శాఖ అధికారులకు తెలియజేయ కుండా భయపడిన రైతు దానిని అటవీ ప్రాంత సమీపంలో పూడ్చి పెట్టాడు. ఇంతవరకు బాగానే ఉంది.అయితే కొంతమ ంది పొలాలలో పులి పాదముద్రలు గుర్తించి అనుమానం వచ్చిన కొంతమంది స్థానికులు అధికారులకు సమాచారం ఇవ్వడం వారు అక్కడ పరిశీలించడం స్థానికంగా విచారించడంతో అసలు విషయం బయటపడింది. భరత్ రెడ్డి అనే రైతు తన పొలానికి వేసిన కరెంటు కంచె వలన అటువైపు వచ్చిన చిరుత మృతి చెందిందని, భయపడి తాను మాకు సమాచారం ఇవ్వలేదని అటవీ శాఖ అధికారి వెల్లడించారు.. చనిపోయిన చిరుత పులి వయసు మూడు సంవత్సరాలు ఉంటుందని, చిరుతకు పోస్టుమార్టం నిర్వహిస్తున్నామని ఏమైనా అవయవాలు అం దులో మిస్ అయ్యాయా అనే విషయం పోస్ట్ మార్టం ద్వారా తెలుస్తుందని అటవీశాఖ అధికారి తెలిపారు. పులి సంచరించే ప్రాంతాలలో ఉన్న ప్రజలు ఎప్పటికప్పుడు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని, జంతువు మృతి చెందినా ఎక్కడ సంచరించినా తెలపవలసిన బాధ్యత వారికి ఉందని, భయపడి ఇలా పూడ్చి పెట్టడం లాంటివి చేస్తే కేసులు నమోదు అవుతాయని తర్వాత శిక్షలు పడే అవకా శం కూడా ఉంటుందని అటవీ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

# ఉమ్మడి ప్రవేశ పరీక్షల షెడ్యూల్ వచ్చేది ఇంకెన్నడో.. తప్పని నిరీక్షణ!

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి ఉమ్మడి ప్రవేశ పరీక్షల నిర్వహణకు కన్వీనర్ల నియామకంలో తీవ్ర జాప్యం కొనసాగుతోంది. తెలంగాణలో కన్వీనర్ల నియామకంతోపాటు పరీక్షల షెడ్యూల్, దరఖాస్తుల స్వీకరణ తేదీలు ప్రకటించినా.. ఏపీలో మాత్రం ఇంతవరకు ఈ ప్రక్రియ ప్రారంభం కాలేదు. అక్కడ ఇంకా కన్వీనర్ల నియామకమే పూర్తి కాలేదు. ప్రవేశ పరీక్షల నిర్వహణకు సాఫ్ట్‌వేర్ సంస్థ ఎంపిక చేసేందుకు స్వల్పకాలిక టెండర్లు పిలవగా.. ఈ ప్రక్రియ కూడా ఇంతవరకు పూర్తి కాలేదు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ముందుగా కన్వీనర్లను నియమిస్తే.. వారు ఆయా పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాల రూపకల్పన ప్రక్రియను పూర్తి చేసుకుంటారు. దీనికి కొంత సమయం పడుతుంది. అయితే కన్వీనర్ల నియామకంలోనే జాప్యం జరిగితే ఇక ప్రశ్నపత్రాల సెటింగ్‌కు సమయం సరిపోతుందా? అనే సందేహం విద్యావేత్తలు వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉంటే మరోవైపు కన్వీనర్లు, ప్రవేశ పరీక్షల తేదీలతో సహా అన్ని ఒకేసారి ప్రకటించాలని ఉన్నత విద్యామండలి భావిస్తోంది. పరీక్షల నిర్వహణకు సాఫ్ట్‌వేర్ సంస్థ ఎంపిక పూర్తి కానందున మొత్తం ప్రక్రియలో జాప్యం జరుగుతున్నట్లు తెలుస్తుంది. తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఇంజినీరింగ్ ప్రవేశాలకు సంబంధించి తెలంగాణ, ఏపీ రెండు రాష్ట్రాల్లోనూ ప్రవేశ పరీక్షలు రాస్తారు. అయితే ఇప్పటికే తెలంగాణ షెడ్యూల్ వచ్చినప్పటికీ.. ఏపీలో మాత్రం ఎప్పుడిస్తారో తెలియక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

దివ్యాంగులందరికీ రాత సహాయకులు.. ఆ నిబంధన ఎత్తివేసిన సుప్రీంకోర్టు

దేశ వ్యాప్తంగా నిర్వహించే వివిధ పరీక్షలకు హాజరయ్యే దివ్యాంగులందరూ రాత సహాయకులను పొందవచ్చని సుప్రీంకోర్టు ప్రకటించింది. గతంలో ప్రామాణిక 40 శాతం వైకల్యం ఉన్నట్లు ధ్రువీకరణపత్రం పొందిన వారికి మాత్రమే రాత సహాయకులను పొందే అవకాశం ఉండేది. దీనిని పూర్తిగా తొలగిస్తున్నట్లు అత్యున్నత ధర్మాసనం పేర్కొంది. సుప్రీంకోర్టు తాజా నిర్ణయంతో రాత సహాయకులను కోరే అర్హత దివ్యాంగుల ందరికీ కల్పిస్తూ తీర్పు ఇచ్చింది. ఈ మేరకు ఈ నిబంధనను తొలగిస్తూ జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో



కూడిన ధర్మాసనం ఫిబ్రవరి 3న తీర్పు ఇచ్చింది. దీంతో ఇకపై ప్రామాణిక వైకల్యంతో సంబంధంలేకుండా పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులందరికీ రాత సహాయకులను సమకూర్చాలని కేంద్రానికి స్పష్టం చేసింది.

# 20 లక్షల ఉద్యోగాలు తప్పక ఇస్తాం.. ఎన్నికల హామీ నిలబెట్టుకుంటాం: మంత్రి లోకేశ్

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి అండగా ఉండాలని కేంద్ర మంత్రులను కోరినట్టు ఏపీ ఐటీశాఖమంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి కేంద్ర మంత్రులకు వివరించానన్నారు. వివిధ శాఖల మంత్రులతో ఆయా సమస్యలపై చర్చించామని, విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు సాయం చేయాలనికోరినట్లు ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టులపై రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ ఆరా తీసినట్లు తెలిపారు. కేంద్రం నుంచి రావాల్సిన బిల్లులు త్వరగా ఇవ్వాలని, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ ఇచ్చిన కేంద్రానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.తమ ప్రభుత్వం 20లక్షల ఉద్యోగాలు ఇస్తామనే హామీకి కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఐటీ



సేవలు, గ్రీన్ హైడ్రోజన్, రెన్యువబుల్ ఎనర్జీ విస్తరిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధిలో భాగంగా పలువురిని కలుస్తామని అన్నారు. ఫీడ్ బ్యాక్ తీసుకునేందుకే ప్రశాంత్ కిశోర్‌ను కలిశామని, గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు భారీగా తగ్గారని మంత్రి లోకేష్ అన్నారు. ఐదేళ్లలో పాఠశాలల్లో చదివే విద్యార్థులు 45 లక్షల నుంచి 32 లక్షలకు తగ్గినట్లు లోకేశ్ మీడియాకు వివరించారు.

తెలంగాణ 'టాస్' పరీక్షల ఫీజు గడువు ఫిబ్రవరి 13 వరకు పెంపు

తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం (టాస్) పరిధిలో ఏప్రిల్ నెలలో పది, ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు చెల్లించవల్సిన ఫీజు గడువును పొడిగిస్తూ ప్రకటన జారీ చేసింది. తాజా ప్రకటన మేరకు రూ.50 ఆలస్య రుసుంతో ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చని టాస్ సంచాలకుడు పీవీ శ్రీహరి ఓ ప్రటకనలో తెలిపారు. తత్కాల్ కింద ఫిబ్రవరి 11 నుంచి 13వ తేదీ వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు.

# జగన్ సేవల్లోకి చంద్రబాబు వ్యూహకర్త : బిగ్ టర్న్, మిషన్-2029..



అమరావతి : ఏపీ రాజకీయాల్లో కీలక సమీకరణాలు మారుతున్నాయి. కూటమి పార్టీలు జగన్ లక్ష్యంగా కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నాయి. అటు జగన్ సైతం కూటమి పైన పోరాటానికి సిద్దం అవుతు న్నారు. క్షేత్ర స్థాయి పరిస్థితులు.. రాజకీయ నిర్ణయాల పైన తాజాగా ఢిల్లీ కేంద్రంగా ప్రశాంత్ కిశోర్ తో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. కీలక అంశాలు చర్చించారు. 2024 ఎన్నికల్లో టీడీపీ కోసం పని చేసిన షో టైం కన్సెల్టెన్సీ సేవలను కొనసాగిస్తున్నారు. అయితే, అనూహ్యంగా ఈ టీంలో పని చేసిన కీలక కన్సెల్టెంట్ ఇప్పుడు జగన్ కోసం పని చేసేందుకు సిద్దమైనట్లు సమాచారం.

**మారుతున్న లెక్కలు**

2019 ఎన్నికల్లో జగన్ కోసం ప్రశాంత్ కిశోర్ సారధ్యంలో ఐప్యాక్ టీం రాజకీయ వ్యూహాల్లో సేవలు అందించింది. ఆ ఎన్నికల్లో 151 సీట్లు గెలిచిన జగన్ అధికారం చేపట్టారు. ప్రభుత్వ ఏర్పాటు తరువాత కొంత కాలానికి ప్రశాంత్ కిశోర్ ఇతర రాష్ట్రాల పైన ఫోకస్ చేసారు. రాజకీయ వ్యూహకర్త సేవలకు దూరం అయ్యారు. ప్రశాంత్ కిషోర్ తో కలిసి పని చేసిన రాబిన్ సింగ్ వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో.. 2024 ఎన్నికల్లోనూ వైసీపీకి రాజకీయ వ్యూహకర్తగా వ్యవహరించారు. కానీ, ఆ ఎన్నికల్లో వైసీపీ పరాజయం పాలైంది. 2019 ప్రశాంత్ కిశోర్ టీంలో మరో సభ్యుడిగా ఉన్న రాబిన్ శర్మ - శంతన్ టీంలు టీడీపీ కోసం తాము ఏర్పాటు చేసిన షో టైం కన్సల్టెన్సీ ద్వారా సేవలు అందించారు.

**వైసీపీ కోసం కొత్తగా**

2024 ఎన్నికల వేళ ప్రశాంత్ కిశోర్ సలహాలు - సూచనలు, సేవలను టీడీపీ వినియోగించు కుంది. ప్రచారంలో ప్రశాంత్ కిశోర్ సూచించిన అంశాలు ప్రచారంలో టీడీపీకి కలిసి వచ్చాయి. ఇక, నాడు టీడీపీ కోసం పని చేసిన షో టైం కన్సల్టెన్సీ ప్రస్తుతం టీడీపీకి రాజకీయంగా తమ వ్యూహాలు.. సర్వీసులు అందిస్తోంది. ఈ టీంలో కీలకంగా ఉన్న శంతన్ ఇప్పుడు వైసీపీ కోసం పని చేసేందుకు రంగంలోకి దిగుతున్నారని ప్రచారం సాగుతోంది. ఇదే వాదన టీడీపీతో పాటుగా వైసీపీ లోనూ బలంగా వినిపిస్తోంది. 2024 ఎన్నికల సమయంలో వైసీపీలో ముఖ్యులను టీడీపీలోకి తీసుకు రావటం.. టీడీపీ నేతలను జనసేన - బీజేపీ నుంచి పోటీ చేయించటంలో శంతన్ సలహా లు కీలకంగా పని చేసాయి. సానుకూల ఫలితాలను ఇచ్చాయి.

**జగన్ కోసం రంగంలోకి**

2019 ఎన్నికల్లో జగన్ కోసం పని చేసిన ప్రశాంత్ కిశోర్ టీంలో శంతన్ కీలకంగా వ్యవహరించారు. ఇప్పుడు వైసీపీ వచ్చే ఎన్నికల కోసం ఇప్పటి నుంచే వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లాలనేది జగన్ ఆలోచనగా ఉంది. ఇప్పుడు ముందుగా పార్టీ కార్యకర్తలతో నియోజకవర్గాల వారీగా పర్యటనలు.. సమావేశాలను ఉగాది నుంచి ప్రారంభించాలని నిర్ణయించారు. ఇదే సమయంలో మిషన్ -2029 లక్ష్యంగా ఉగాది నుంచి కొత్త ప్రణాళికలు అమలు చేసేందుకు కార్యాచరణ సిద్దం చేస్తున్నారు. అందులో భాగంగా శంతన్ పొలిటికల్ స్ట్రాటిజిస్ట్ గా వైసీపీకి సేవలు అందించేందుకు రంగంలోకి దిగుతున్నారని తెలుస్తోంది. వచ్చే నెల మార్చి 12న వైసీపీ ఆవిర్భావ దినోత్సవం నుంచి ఒప్పందం అమల్లోకి వస్తుందని పార్టీ నేతల సమాచారం. మరి.. ఈ నిర్ణయం వైసీపీకి ఎంత వరకు కలిసి వస్తుందనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# అస్సలు ఆలోచించి ఉండరు.. అతితక్కువ ధరకు బంగారం దొరికేది ఇక్కడే..



అమరావతి :బంగారం అనేది ఎక్కువగా మహిళలు అలంకరణ లేదా సంస్కృతి, పెట్టుబడి కోసం ప్రజలు కొనుగోలు చేసే విలువైన లోహం. అయితే, పన్నులు, దిగుమతి సుంకాలు అలాగే మార్కెట్ డిమాండ్ వంటి వివిధ అంశాల కారణంగా ప్రతి దేశానికి బంగారం ధరలు భిన్నంగా ఉంటాయి. కొన్ని దేశాలలో బంగారం చాలా తక్కువ ధరలకు లభిస్తుండగా కొన్ని దేశాలలో ఎక్కువ ధరకు ఉంటుంది. అయితే బంగారం తక్కువ ధరకు లభించే దేశాలు బంగారం కొనుగోళ్లకు కేంద్రంగా ఉంటాయి.నేడు 6 ఫిబ్రవరి 2025న భారతదేశంలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.86,510 కాగా, 22 క్యారెట్ల ధర 10 గ్రాములకు రూ.79,300. అయితే దిగుమతి సుంకాలు, తక్కువ పన్నుల కారణంగా కొన్ని దేశాలలో భారతదేశం కంటే తక్కువ ధరకే బంగారం దొరుకుతుంది. ఉదాహరణకు, దుబాయ్, హాంకాంగ్ ఇంకా స్విట్జర్లాండ్ వంటి ప్రదేశాలలో బంగారం చౌక ధరలకు అమ్ముడవుతుంది. అందుకే తక్కువ ధరకు బంగారం కొనడానికి కస్టమర్లు, పసిడి ప్రియులు ఎక్కువగా ఈ దేశాలకు ప్రయాణిస్తుంటారు.బంగారం కొనుగోళ్లపై ఏ దేశాలు అతితక్కువ ధరలకు అందిస్తున్నాయో తెలుసుకోవడం వల్ల మీరు డబ్బు ఆదా చేసుకోవచ్చు. ఈ ఏడాది బంగారం కొనుగోళ్లలో టాప్ లో ఉన్న పది దేశాలను పరిశీలిస్తే ..

అమెరికాలో 10 గ్రాముల బంగారం ధర 24 క్యారెట్లకు రూ.72, 280, 22 క్యారెట్లకు రూ.67,920

ఆస్ట్రేలియాలో 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.73, 580, 22 క్యారెట్ల ధర రూ.67,900

సింగపూర్లో 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ. 77,110, 22 క్యారెట్ల ధర రూ.69,390

స్విట్జర్లాండ్లో 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ. 78,660, 22 క్యారెట్ల ధర రూ.71, 960

ఇండోనేషియార్లో 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ. 78, 860, 22 క్యారెట్ల ధర రూ.73,530

